


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 105 గురువారం 17-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## సుప్రీం తదుపరి సిజెగా జస్టిజ్ బిఆర్ గవాయ్ సిఫారసు చేసిన కొలీజియం



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

# వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

## చీడపీడులు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక

### అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్,ఏప్రిల్16:** వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిఘా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ూష।ప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ÷ఔసి।–ష స।÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

### సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు



**హైదరాబాద్, ఏప్రిల్16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందిం చబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాల యం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు.

# ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కొరడా...

## గచ్చిబౌలి అంశంపై సీరియస్

### అక్కడ అడవులు వాదిస్తే అక్కడే జైలు కట్టి అందులోనే అధికారులను వేసేస్తాం

### ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగిన సుప్రీం కోర్టు





**తొలి సమయం**
**డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 16:**

కంచె గచ్చిబౌలి భూముల అంశంపై ప్రభుత్వానికి చుక్కదురు అయ్యింది. చెట్ల నరికివేత పై రేవంత్ సర్కారుపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది చెట్లు చెట్లు నరికి వేసే అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా తెలియజేయాలని చెప్పాలని జస్టిస్ బ్యూరో గవాయి నిలదీశారు సీఎస్ ను కాపాడాలనుకుంటే 100 ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలన్నారు దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు అప్పటివరకు స్టేటస్కోను విధించారు కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బి ఆర్ గవాయి నేతృత్వంలోని విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కుట్టు వేసే ముందు అనుమతులు తీసుకున్నారు లేదు స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశ్నించారు దీనికి ప్రభుత్వం తరఫున లాయర్ స్పందిస్తూ జమాయిల్ సర హాస్పిటల్ పొదలను అనుమతి తీసుకుని తొలగించామని తెలిపారు అందుకు చెట్ల నరికివేత పై సమర్థించుకోవద్దని జస్టిస్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారు లేదో చెప్పాలన్నారు వారాంతపు రోజుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువులపై కుక్కలు దాడి చేస్తున్నాయని అన్నారు, ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని అన్నారు పర్యావరణ పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు అవసరమైతే 24 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టరాదని ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని తెలిపారు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరిక చేశారు భూముల మార్టేజ్ తో తమకు సంబంధం లేదని చెట్ల నరికివేతపై మాట్లాడుతున్నామని తెలిపారు కంచె గచ్చిబౌలిలో చెట్లు లేవని వాదిస్తే అక్కడే జైలు కట్టి అక్కడే అధికారులను పెడుతామని నిప్పులు చెరిగారు చెట్లు కొట్టేసేముందు అనుమతులు ఉన్నాయా లేదా అన్నదే ముఖ్యమన్నారు అనుమతులు లేకుండా చెట్లు కొట్టినందుకు సీఎస్ తో సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరిక చేశారు సీఎస్ను కాపాడాలనుకుంటే 100 ఎకరాలను ఎలా ఉద్ధరిస్తారో చెప్పాలన్నారు పునరుద్ధరణ ఎలా చేస్తారు ఎంత కాలంలో చేస్తారు చెప్పాలన్నారు జంతు జాలాన్ని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని ఆదేశించారు దీనిపై నాలుగు వారాల్లో ఫైల్ ప్రణాళిక తయారు చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు అధిపరి విచారణ మే 15 కు వాయిదా వేశారు అప్పటివరకు స్టేటస్ కో విధించారు

## సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

### 55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు

### రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్,ఏప్రిల్16:** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసం మైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసు కున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ– డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్‌వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.

## 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

### చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం



**హైదరాబాద్,ఏప్రిల్16:** తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి చైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** ప్రపంచవ్యాప్తంగా చోటు–చేసుకుం టున్న వాణిజ్య మార్పులు భారత మార్కెట్‌పై భారీ ప్రభా వాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.1,650 పెరిగి 10 గ్రాములకు రూ.98, 100కు చేరాయి. ఇదే సమయంలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా రూ.1, 650 పెరిగి రూ.97, 650 స్థాయికి చేరుకుంది. ఈ ధరలు ప్రస్తుతం ఆల్ –టైం గరిష్ట స్థాయికి చేరుకు న్నాయి. అమెరికా–చైనా వాణిజ్య సంబంధాల్లో పెరు గుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అనేక మంది కూడా సురక్షితమైన బంగారం పెట్టు–బడులపైన ఫోకస్ చేస్తున్నారు.

# నీతి మాలిన విమర్శలు చేస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్



**తొలిసమయం. ఇల్లందు. ఏప్రిల్ 16**
కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్షతో ఎమ్మెల్యేగా గెలిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ బి ఆర్ ఎస్ లోకి చేరిన హయంలో కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకం రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఇందుకు ఉదాహరణగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఆమ్ బజార్ లో గల లక్షల రూపాయలతో నిర్మించిన నాలుగేళ్లలో రోడ్డు గుంతల మయంగా మారడమే నిదర్శనంగా చెప్పుకోవచ్చు అని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ ,నియోజకవర్గం నేత మడుగు సాంబమూర్తి అన్నారు ఈ మేరకు బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక పాత బస్టాండ్ లో గల అయిత ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన బి ఆర్ ఎస్ పార్టీ సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తోపాటు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ నేతలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పై చేసిన విమర్శల తీరుపై ధ్వజమెత్తారు. 2014లో ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరిన ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య నాడు నేడు ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి కోసం రూ కోట్ల నిధులు తెచ్చిన విషయాన్ని మరిచి అంతా తామే నియోజకవర్గ అభివృద్ధి చేసినట్లు ప్రగల్భాలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని వారు ఎద్దేవ చేశారు. దాచుకున్న దోచుకున్న లక్షల రూపాయలను ఖర్చుపెట్టి వేలమంది జనమును తమ పార్టీ బహిరంగ సభలకు తరలించకపోయిన తాము ఏమి పట్టించుకోమని అన్నారు ఒకనాడు సింగరేణి పుట్టినిల్లు ఇల్లందును కాపాడేందుకు మూతపడుతున్న 21 ఇంక్లైన్ భూగర్భ గని తమ పై నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి కొంతకాలం జీవితకాలం పెంచే విధంగా కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే కోరం కనకయ్యకే దక్కిందన్నారు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హయాంలో ఎంతోమంది పై అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులు పెట్టిన తాము ఏమి పట్టించుకోలేదు అన్నారు నేడు కోరం కనకయ్య హయాంలో బి ఆర్ ఎస్ నేతలు కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాలకు స్వేచ్ఛగా వెళ్లి తమ పనులు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించారు అన్న విషయాన్ని గుర్తు చేశారు 2014లో నాడు ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య హయాంలో ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధుల వివరాలను లిఖితపూర్వకంగా మీడియా సమక్షంలో ప్రకటించారు నీతిమాలిన విమర్శలు చేస్తే సహించేది లేదని బి ఆర్ ఎస్ నేతలకు హెచ్చరించారు ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఏదన్నపల్లి అనసూర్య అనసూయ కాంగ్రెస్ నేతలు వత్స వెంకటేశ్వర్లు సిహెచ్ శ్రీనివాస్ సూర్యం గుండం పల్లి సతీష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

### మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సహకారంతో

# జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు

## యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 16**
వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో కీలక పాత్ర వహించారు..అనంతరం వారు పాఠశాలలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వాన్ని గల సావిత్రి భాయికి ఈ నివాళి ఓ స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని, తాగునీటి లోపం లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఒక గొప్ప ముందడుగు. పరిశుభ్రమైన నీటి వినియోగం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండగలుగుతారు. పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఈ విధమైన సహకారం అందిస్తున్న కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించేలా కృషి చేస్తాం.. నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి మంచి నీరు, శుభ్రమైన వాతావరణం ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కలుగుతుంది. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మనందరం




సహకరించాలి. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకోవడం ఎంతో గర్వకారణం. ఆమె చూపిన మార్గం యువతకు దిక్సూచి అవుతుంది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయండి

## ఉద్యమకారుల మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 16**
దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఈనెల 21న హైదరాబాద్లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల దంతాలపల్లి మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న ప్లీనరీ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రు.25000 పెన్షన్, కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లీనర్ కి ఉద్యమకారులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు మార్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్,సుతారపు అర్జున్, నెల్లూరు



యాకయ్య,గంధసిరి లక్ష్మయ్య,వెంకట్ రెడ్డి,సామాజిక విద్యావేత్త సేను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టలకు విఘతం కలిగిస్తే కేసులు తప్పవు

## ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ"కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్



**తొలిసామయం కొత్తగూడ ఏప్రిల్ 16**
ఏజెన్సీ చట్టలకు విఘతం కలిగిస్తే కేసులు తప్పవని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ"కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్ అన్నారు. బుధువారం కొత్తగూడ మండల కేందంలోని మండల అధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ కు వినతిపత్రం సమర్పించి ఈ సందర్బంగా అధ్యక్షులు పూనేం సందీప్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో 1/59,1/70, పేసా-1996 చట్టలు అమలులో ఉన్నందున ఏజెన్సీ చట్టాలను పరిగణం లోకి తీసుకొని గౌరవించి ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న " ఇందిరామ్మా ఇళ్ల " నిర్మాణం లో ఆదివాసీ లకే అవకాశం కల్పించాలని" పేసా గ్రామ కమిటీ"ల ధ్వారానే లబ్ది దారుల ఎంపిక జరగాలని ఏజెన్సీ చట్టలకు విఘతం కల్గించే అధికారులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.గత ప్రభుత్వం తెలంగాణ రాష్టం లో ప్రవేశ పెట్టిన "గృహ జ్యోతి " పథకం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలనే లబ్ది దారులుగ ఎంపిక చేయాలనీ ఆదివాసీలకి 1/59,1/70,పేసా చట్టలు అమలులో ఉన్నందున వారి హక్కులు, చట్టలకు హాని కల్గించ వద్దు అని తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ 20 అక్టోబర్ 2023 న ఇచ్చిన కోర్ట్ జర్జీ మెంట్ కాపీ ని జత చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పూనేం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, ఈసం రాంగ రావు పేసా మొబలైజర్ పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన పోలీస్..

## బాధితుడికు 5000 రూపాయలు
## సహాయం చేసిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్..




**"తొలి సమయం, మహబూబాబాద్ ఏప్రిల్ 16:**
**పోలీస్ లు అంటే దొంగలు, రౌడీలను అసాంఘీక శక్తులను, ఆకతాయిల ఆట కట్టిస్తారు,దగాపడినోళ్లను అక్కున చేర్చుకుని అండగా నిలుస్తారు, అంతే కాదు పోలీస్ లు అంటే ఇంకో పార్శ్వం కూడా గోచరిస్తోంది అనడంలో అతిశయోక్తి లేదు అదేమిటి అనుకుంటున్నారా! రెక్కడితేనే దొక్కాడని, భార్య ఇద్దరు పిల్లల కలిగిన నిరుపేదకు ఇల్లు గడవని పరిస్థితి లో విధి కాటేసింది. రోడ్ ప్రమాదం జరిగింది. మంచానికి పరిమితం అయ్యాడు, ఈ సంఘటనకు స్పందించిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ లో మానవత్వం పరిమళించింది. ఆ అబాగ్యునికి చెంద్రునికో నూలు పోగు అన్నట్లు 5000 వేల ఆర్థిక సహాయం అందించి మానవీయతను చాటుకున్నారు"**

వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్య తండాకు చెందిన ధరంసోత్ నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పనికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. కానీ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మతిస్థిమితం సరిగా లేక బయటికి వెళ్లి పని చేయలేని పరిస్థితి. ఇంటి వద్ద ఉండటంతో నవీన్ భార్య కూడా భర్తకు సేవలు చేస్తోంది . దీంతో కుటుంబం దైన్యస్థితి హృదయ విధారకంగా మారింది ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ కుమార్ నవిన్ దీనస్థితిని చూసి చలించి పోయారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అని తెలపడంతో తన వంతు సహాయంగా రూ.5000 నవీన్ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు... దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, నవీన్ కోలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు.

# వేలిముద్ర పడని లబ్ధిదారులకు రేషన్ పంపిణీ

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 16**
రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో భాగంగా పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఇదే క్రమంలో వేలిముద్ర పడని లబ్ధిదారులకు సైతం సన్న బియ్యం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తీసుకువెళ్లారు ఈ మేరకు స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వేలిముద్ర పడని అర్హులైన రేషన్ లబ్ధిదారులందరకు సన్న బియ్యం పంపిణీ చేసే విధంగా సంబంధిత శాఖ అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఇల్లందు కాంగ్రెస్ నేతలు దొడ్డ దేనియల్ మడుగు సాంబమూర్తి మీడియాకు వెల్లడించారు

# ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ ప్రశంసా పత్రం

**తొలిసమయం, కొత్తగూడెం ఏప్రిల్ 16 :**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన నెలవారీ క్రైమ్ సమీక్షా సమావేశంలో భాగంగా మార్చి నెలలో ఫోక్సో కేసులో నిందుతుడికి జీవిత ఖైదు తో పాటు వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేస్తు డి.సి.ఆర్.బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు చేస్తున్న ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ద్వారా ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డి.సి.ఆర్.బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డి.సి.ఆర్.బి సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# క్రీడా శిబిరాల విజయవంతానికి విస్తృత ప్రచారం

## విద్యాసంస్థల్లో కోచ్ లచే అవగాహన




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 16**
హనుమకొండ జిల్లా క్రీడలు యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేసవి క్రీడ శిక్షణ శిబిరాల విజయవంత నిర్వాహణకు అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వచ్చే మే మాసంలో ఒకటి నుండి 31 వరకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ప్రధాన వేదికగా దాదాపు 23 క్రీడాంశాల్లో శిక్షణ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో త్రినగిరిలోని విద్యార్థులు, యువత ఎక్కువ సంఖ్యలో భాగస్వాములు అయ్యేందుకు జిల్లా క్రీడా శాఖ గతానికి భిన్నంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నెల 9 నుండి 25వ తేదీ వరకు 4వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులు. అందుకోసం జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ నేతృత్వంలో జిల్లా క్రీడా శాఖ కోచ్ లు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలను బుధవారం సందర్శించారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే క్రీడా శిక్షణ కార్యక్రమాలకి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలకు వివరిస్తూ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు కరపత్రాలతో పాటు రిజిస్ట్రేషన్ ఫారాలను అందించారు. విద్యార్థులకు నచ్చిన క్రీడాంశాలకు సంబంధించిన సమాచారామిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించినట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి గూగులోతు అశోక్ కుమార్ తెలిపారు. క్రీడా శాఖలోని ప్రతి కోచ్ కు పది పాఠశాలలు, కళాశాలలు సందర్శించడం లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. కోచ్ లచే అవగాహన కార్యక్రమం మరో వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారంతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మునుపెన్నడూ లేని రీతిలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడ శిక్షణ శిబిరాల విజయవంత నిర్వాహణకు అని వర్గాల నుండి విశేషణ స్పందన లభిస్తుందని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలి

**భీమదేవరపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ, అనంతరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 16**
బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సంచార చేపల విక్రయ, ఫిష్ ఫ్రై వాహనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందుగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ఇంటి నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇలా ఎవరి ప్రమేయం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను అధికారులు చేపట్టాలని పేర్కొన్నారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా ఉందని ప్రజలు ప్రశంసించేలా ఉండాలన్నారు. గ్రామాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో అర్హుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా జరగాలన్నారు. అనర్హులను ఎంపిక చేసి ఇబ్బందులు తెచ్చుకోవద్దన్నారు. గతేడాది సన్న ధాన్యం కొనుగోలు చేసామని, అందుకు సంబంధించి రైతులకు బోనస్ డబ్బులను కూడా చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా సన్న వడ్లకు బోనస్ ను అందిస్తామన్నారు. సన్న రకం ధాన్యం రైతులు బయట విక్రయించకుండా ఐకెపి కేంద్రాలలో విక్రయించాలన్నారు. ఉగాది పర్వదినం నుండి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారు. గ్రామాలలో నూటికి నూరు శాతం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోని మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రేషన్ బియ్యం ఇచ్చినామంటే ఇచ్చిన విధంగా కాకుండా లబ్ధిదారులు తినే సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఒకరోజు తప్పనిసరిగా సన్న బియ్యం అందుకున్న లబ్ధిదారు ఇంటిలో తాను, కలెక్టర్, అధికారులతో కలిసి భోజనం చేస్తామని అన్నారు. ధనవంతులు మాత్రమే తినే సన్న బియ్యం రాష్ట్రంలోని పేద ప్రజలందరూ తినే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. 2023 డిసెంబర్ 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రిగా తాను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. 200 యూనిట్ల వినియోగం వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. 2 లక్షల రూపాయల రుణమున్న రైతులకు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇప్పటికే మొదలైందని, మొదటి దశలో కట్టుకుంటున్న లబ్ధిదారులకు బేస్మెంట్ వరకు చెల్లించాల్సిన లక్ష రూపాయలను పేమెంట్ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నియోజకవర్గానికి మొదటి దశ 3500 ఇండ్లు మంజూరయ్యాయని, ఏ గ్రామానికి ఎన్ని అనేది జనాభాపరంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం లేదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో ఎవరికి ఇవ్వాలనేది కమిటీ నిర్ణయించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో ఈనెల 28వ తేదీన భూభారతి చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో రైతులకు ధరణి ద్వారా కలిగిన ఇబ్బందుల దృష్ట్యా రైతులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాని స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. కొత్త నియామకాలు రాబోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందన్నారు. అదేవిధంగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేస్తున్నామని, సోలార్ పవర్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్, ఆర్డీవోలకు సూచించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం కోసం రైతులు సహకరించాలని కోరారు. భూములు ఇచ్చే రైతులకు మంచి పరిహారం అందించాలని అధికారులకు సూచించారు. దేవాదుల కుడి కాలువ ద్వారా నీళ్లను అందిస్తామన్నారు . ఎల్కతుర్తి జంక్షన్ మాదిరిగానే ముల్కనూర్ అంబేద్కర్ జంక్షన్ ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వంగరలో కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాలను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఏవైన సమస్యలు ఉన్నట్లయితే దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకుముందు భీమదేవరపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ ప్రారంభించారు. అదేవిధంగా 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఎస్ఓ కొమరయ్య, డి.ఎం. సివిల్ సప్లైస్ మహేందర్ ఇతర శాఖల అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలి

**- నిరసనలు దీక్షలతో ఏమి సాధించలేరు - మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 16**
జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని, నిరసనలు దీక్షలతో ఏమి సాధించలేరని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. బుధవారం ఓ సిటీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా జర్నలిస్టు యూనియన్ల నాయకులు కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిగా నిలవాలని అసత్యాలను రాయకూడదన్నారు. కొందరు అసత్యాలను ప్రచారం చేయడే పనిగా పెట్టుకున్నారని, తద్వారా అవమానాలకు గురైన వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఘటనలను గుర్తు చేశారు. నియోజకవర్గంలో పనిచేసే జర్నలిస్టులలో చాలా మంది పేదరికంలో ఉన్నారని, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఐక్యంగా ఉండి కూర్చొని లిస్టు తయారు చేసి ఇవ్వాలని, దానిని సీఎం దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన చేతుల మీదుగా ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అంతేతప్ప ఎవరి దారిన వారు పోయి ఇష్టానుసారంగా చేస్తామంటే చేసేదేమీ లేదన్నారు. అదేవిధంగా లక్ష్మీపురం జర్నలిస్ట్ భవన్లో ప్రెస్ క్లబ్ కూడా ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. జర్నలిస్ట్ భవన్ పై మరో అంతస్తు నిర్మించి ఇస్తానన్నారు. మంచి చెడు, ఏమైనా సాధక బాధకాలు, లాభనష్టాలు ఉంటే యూనియన్ నాయకులు కూర్చుని సరిచేసుకొని ముందుకు నడవాలని సూచించారు. ఇంకా ఏదైనా కావాలంటే నా దృష్టికి తీసుకొస్తే నా వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ల నాయకులు కోరుకొప్పుల నరేందర్, శ్రీరామ్ రామచందర్, మట్టా దుర్గాప్రసాద్, వాంకిడి శ్రీనివాస్, పిన్న శివకుమార్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, గాడి పెల్లి మధు, స%శీ%గోజు రవి, నవనీత్, శివ,షేఖ్ జవిద్, మున్వర్,శ్రీధర్, ముస్తాక్, బండి రవి, కామేష్, జన్ను స్వామి, భరత్, ముజాహిద్, అలీం దానిష్ ,సూర్య ప్రకాష్, ఉపేందర్లతో పాటు సుమారు 50 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను

# త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 16**
హనుమకొండ: ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనుల పురోగతి గురించి కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జంక్షన్ నిర్మాణానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనులు దాదాపు 80% వరకు పూర్తయ్యాయని మిగతా పనులను పది రోజుల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫౌంటెన్ నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటు, శిల్పాలు, విద్యుత్ లైట్లు, హై మాస్ట్ లైట్లు, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. బస్టాండ్ ప్రాంగణం, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటు బాగుందని, విజయవంతంగా క్యాంటీన్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనుల గురించి అధికారులకు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జెకె ఫైవ్ ఓసి సివిక్ టెండర్ పిలవాలని

## జిఎంకి వినతి పత్రం అందజేసిన TUCI ప్రతినిధులు

**షేక్ యాకుబ్ షావలి కొత్తపల్లి రఘు వెంకట బాయి**

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 16**




ఇల్లందు సింగరేణి జెకె 5 ఓసి సివిక్ టెండర్ పిలవాలని ఈరోజు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్,R NO E 2923, టి యు సి ఐ అనుబంధం ప్రతినిధి బృందం ఇల్లందు జీఎం వీసం కృష్ణయ్య గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి జిఎం గారితో పాల్గొని మాట్లాడుతూ నవంబర్లో టెండర్ అయిపోయిందని నాలుగు నెలలు ఎక్స్టెన్షన్ ఇచ్చి ఏప్రిల్ 3 తో ముగిసిందన్నారు. రెండు వారాలుగా పని లేకుండా కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని జిఎం గారికి వివరించారు. జిఎం గారు జోక్యం చేసుకొని సివిల్ డీజీఎం రవికుమార్ గారిని పిలిచి వెంటనే టెండర్ పిలిచి కార్మికులకు పని కల్పించే విధంగా చూడాలని డిజిఎం గారికి తెలియజేశారు. జిఎం గారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి డబ్ల్యూ యు ఆర్గనైజింగ్ సెక్రటరీ, పాయం వెంకన్న, బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు కే వెంకట వాయి కొత్తపల్లి రఘు సభ్యులు శ్యామల సునీత శామంత్ పాల్గొన్నారు

### గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని

## కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా, వినతి

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 16**




సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇల్లందు మండలం పార్టీ శాఖల ఆధ్వర్యంలో సిఎస్పీ బస్తీ, సుభాష్ నగర్, ఇందిరా నగర్ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వాసులతో ధర్నా నిర్వహించారు.ఈ యొక్క ధర్నా కార్యక్రమాని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి నివాసులు మౌలిక వసతులకి నోచుకోక ఉందని ప్రభుత్వం ప్రకటించిన పథకాలు రేషన్ కార్డులు పెన్షన్లు కొత్త పెన్షన్లు రావట్లేదని ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలో వచ్చినటువంటి పేర్లు కొంతమందికి వచ్చినయని కొంతమంది అధికార పార్టీ వారికే యొక్క ఇందిరమ్మ ఇల్లు వచ్చినయ్ అని ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతావని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేవులపల్లి యాకయ్య నగర్ లో పలు దఫాలుగా సమస్య లు విన్నవించుకున్న పట్టించుకోక నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. త్రాగు నీరు సరఫరా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, వజ్జ సురేష్, దర్గయ్య, సంతోష, వెంకన్న, సుజాత, హుస్సేన్,వీరభద్రం,నీలారాణి, భవాని, జ్యోతి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ మానుకోట రూరల్ పోలీస్

**మహాలక్ష్మి ట్రేడర్స్ లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి, సొత్తు స్వాదినం.**

**వివరాలు వెల్లడించిన డిఎస్పీ తిరుపతి రావు**



**తొలి సమయం, మహబూబాబాద్ ఏప్రిల్ 16 :**
కేసముద్రం మహాలక్ష్మి ట్రేడర్స్ ఇటీవల దొంగ తనం జరిగింది, అత్యంత చాకచక్యంగా అవకాశం ఉన్న ప్రతి సాంకేతికత, మరియు క్లూస్ ఆదారంగా స్వల్ప కాలం లోనే దొంగను పట్టుకున్న మానుకోట రూరల్ పోలీస్ లు శబాష్ అనిపించు కున్నారు. మానుకోట డి.ఎస్.పి తిరుపతిరావు వివరాల ప్రకారంగా.. 8.4.2025 రోజున అర్ధ రాత్రి సమయంలో కేసముద్రం మెయిన్ రోడ్ లోని ఏ మార్ట్ పక్కన గల మహాలక్ష్మి ట్రేడర్స్ కంపెనీలో దొంగతనం జరగగా అట్టి విషయంలో ఈరోజు ఉదయం బోడ మంచ్య తండ సమీపంలో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో దొంగతనం చేసిన నేరస్తుడు అగు గుగులోతు నవీన్ తండ్రి నాందేవ్, 22సంవత్సరాలు లంబాడా గ్రామం రతిరాం తండ, నెల్లికుదుర్ మండలం అను వ్యక్తిని పట్టుకొని సదరు దొంగ నుండి రూపాయలు ఐదు లక్షల కు పైగా నగదు మరియు కొత్త పల్సర్ బైక్, రెండు బంగారం రింగులు, ఒక వెండి బ్రాస్లెట్, ఒక మొబైల్ ఫోను స్వాధీనపరచుకొని అట్టి దొంగను ఈరోజు రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. ఇట్టి దొంగతనం విషయంలో ప్రతిభ కనబరిచినటువంటి మహబూబాబాద్ డిడీస్పీ తిరుపతి రావు రూరల్ సీఐ సర్వయ్య , సి సి ఎస్ సిఐ హతిరం , సి సి ఎస్ ఎస్ ఐ తహేర్ బాబా, కేసముద్రం ఎస్సై మురళీ ధర్ , కరుణాకర్ ఎస్సై రాం చందర్, మరియు కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అభినందించడం జరిగింది.



## డబుల్ బెడ్రూమ్స్ కేటాయించే వరకు

# పోరాడుతాం

**పదవుల కోసమో అధికారం కోసమో కాదు**

**కూడు గూడు కనీస హక్కుల కోసమే మా ప్రయత్నం**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 16**
యూనియన్ సంఘాలకు అతీతంగా కూడు గూడు జర్నలిస్టుల హక్కుల కోసం చేస్తున్న నిరాహార దీక్షకు బిఆరెస్, బీజేపీ నాయకుల మద్దతుతో పాటు ఎవరు కలిసొచ్చినా స్వాగత్తిస్తామని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు ముక్త కంఠంతో తెలిపారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి బైక్ ర్యాలీతో దీక్షా శిబిరానికి చేరుకొని మరణించిన జర్నలిస్టులకు నివాళులు అర్పించి దీక్ష ప్రారంభించడం జరిగింది. నిరాహార దీక్షలో బిఆరెస్, బిజెపి, యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా జర్నలిస్టు వక్తలు మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్స్ సాధించే వరకు న్యాయ పోరాటం, నిరసన దీక్షలు చేస్తామని అందులో భాగంగా సోమవారం మంగళవారం బుధవారం మూడు రోజుల దీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ న్యాయ పోరాటం జర్నలిస్టుల దీక్షలో తప్పుడు ప్రచారం చేయడం హేయమైన చర్యగా పరిగణలోకి తీసుకుంటామని కనీస హక్కుల సాధన పోరాటంలో రాజకీయ రంగు కావాలని అంటిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం కలిసోచ్చే పార్టీలకు యూనియన్లకు అతీతంగా స్వాగతిస్తున్నామని అసత్య ప్రచారాలు బురదజల్లే ఆలోచనలు మానుకోవాలని కొందరి నాయకులకు దీక్ష శిభిరం నుండి సూచించారు. మా ప్రయత్నం ఫ్లాట్లు, డబుల్ బెడ్రూమ్స్, కనీస హక్కులు సాధన కోసమేనని అందులో ఎక్కడ పదవులు అధికారం లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమాలు వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి చేతుల మీదుగా

# శ్రీ కామాఖ్య పాళీ క్లినిక్, డైయాగ్నోస్టిక్ ఓపెనింగ్

**తొలి సమయం పాలకుర్తి ఏప్రిల్ 16**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడం మాకెంతో ప్రాధాన్యం. ఈ క్లినిక్ ద్వారా సాధారణ వైద్య సేవలతో పాటు డయాగ్నోస్టిక్ పరీక్షలు కూడా తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా లభించబోతున్నాయి. ముఖ్యంగా ప్రజలు చిన్న చిన్న సమస్యలకోసమే దూరప్రాంతాలకి వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ఊరిలోనే అవసరమైన వైద్య సదుపాయాలు పొందగలుగుతారు. ఈ కేంద్రం వల్ల ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుంది. ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలు అందరికీ చేరేలా చూస్తాం. నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. ఈ డైయాగ్నోస్టిక్ సెంటర్ గ్రామీణ



ఆరోగ్య సేవల్లో ఒక పెద్ద మైలురాయిగా నిలవనుంది. ఇందులో ల్యాబ్ టెస్టులు, బిపి, షుగర్, ఎక్స్‌రే, ఈసీజీ వంటి పరికరాలు అందుబాటులో ఉంటాయి. అలాగే, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు కూడా ఈ కేంద్రం ద్వారా నిర్వహించబడతాయి. ఇది ప్రైవేట్ రంగం సహకారంతో ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే గొప్ప ఉదాహరణ.. ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, పట్టణ నాయకులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు..

# ఎఫ్‌ఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

**తొలి సమయం పాలకుర్తి ఏప్రిల్ 16**
పాలకుర్తి మండల కేంద్రంలో ఎఫ్ఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు. పలువురు రైతులు, సంఘ ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై, స్వాగతం పలికారు.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అన్నదాతలకు తగిన మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు తమ పంటను నేరుగా విక్రయించుకునే అవకాశం కలిగించబడింది. మధ్యవర్తులు లేకుండా, పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ సాగుతుంది. దీని వల్ల రైతులకు సమయానుకూలంగా చెల్లింపులు జరుగుతాయి. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి.. ప్రతి రైతుకు MSP(తగిన మద్దతు ధర) అందేలా జాగ్రత్తలు తీసుకుంటాం. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం. గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవడం సంతోషకరం. ఇది రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్నదాని నిదర్శనం..ప్రభుత్వ సహకారంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాం. ఈ కేంద్రం రైతుల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుంది. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతాం..ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ



కేంద్రం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తమ ధాన్యం సురక్షితంగా, తక్కువ ఖర్చుతో విక్రయించగలిగే అవకాశం కలుగుతుండటంపై హర్షం వ్యక్తం చేశారు.. పాలకుర్తి AMC చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, %ూవీజ% వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, యక స్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, యకంత రావు, కృష్ణ మూర్తి, పులి గణేష్, ఆదినారాయణ, భాస్కర్, భార్గవ్, మండల యూత్ అధ్యక్షులు హరీష్, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం - మా విషయంలో చిల్లర ప్రచారాలు మానుకో**

**- మా కుటుంబ విషయాలు నీకెందుకు - విరుచుకుపడ్డ ఝాన్సీ రెడ్డి**

**తొలి సమయం పాలకుర్తి ఏప్రిల్ 16**
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ. 450 కోట్లు నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. పాలకుర్తిలోని 50 పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, రాయపర్తిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించామని చెప్పారు. పెద్దవంగారాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటం వల్ల, వాటికి స్వంత భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. తమ పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసే రోజులు త్వరలోనే వస్తాయని చెబుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఉద్దేశించి ఘాటుగా విమర్శించారు. “ఇన్ని రోజులు ఏం అభివృద్ధి చేశావో చెప్పాల్సిన అవసరం లేదు, నేను అభివృద్ధి చేసి చూపిస్తా,” అని పేర్కొన్నారు. పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ పనులను తన బాధ్యతలోనే పూర్తిచేస్తానని తెలిపారు. పైగా, రిజర్వాయర్ అంశంపై మరోసారి చర్చకు సిద్ధంగా ఉన్నానని, దయాకర్ రావు సిద్ధంగా ఉంటే ముందుకురావాలని సవాల విసిరారు. తన నియోజకవర్గ అభివృద్ధే తన కర్తవ్యం అని స్పష్టం చేసిన ఆమె, “మా కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేయొద్దు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది,” అని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాక, పాలకుర్తి ప్రజల పట్ల తనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తక్కువ ధర బియ్యం



విషయంలో కొత్త చరిత్ర సృష్టించబోతున్నామని వెల్లడించారు. “పార్టీ కాదు, అర్హతతోనే ప్రజలు ఎన్నుకుంటారు,” అని స్పష్టం చేశారు. ఇక నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒకే ఏడాదిలో బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలకు స్వతంత్రం వచ్చినట్లుందని వ్యాఖ్యానించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించడం ఖాయమని చెప్పారు. “దయాకర్ రావు, నిన్ను మళ్లీ చిత్తుచిత్తుగా ఓడిస్తాం,” అంటూ స్పష్టంగా హెచ్చరించారు. ఆయన పాలకుర్తిలో దోచుకొని, ఆస్తులను అమెరికాలో దాచి పెట్టాడని ఆరోపించారు. పైగా, కుటుంబ వ్యవహారాల్లో మహిళలపై దయాకర్ రావు నీవు వేసిన పావులా పనిచేస్తున్న వారినీ వదిలిపెట్టం,” అంటూ హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, నియోజకవర్గస్థాయి నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 16**
హనుమకొండ ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులలో భాగంగా ముల్కనూర్ బస్టాండ్ వద్ద చేపట్టిన రహదారి నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. రహదారి పక్కనే ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. రహదారి పక్కనే కొద్ది అడుగుల దూరంలోనే ఉన్న బస్టాండ్ కార్నర్ స్థలానికి అంబేద్కర్ విగ్రహాన్ని మార్చాలన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల శాఖ డిఈ మనోహర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గ్రంథాలయానికి వసతులు**
ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్, కంప్యూటర్ రూమ్, పై అంతస్తును కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయానికి సోలార్ పవర్ సౌకర్యంతో పాటు అదనంగా కంప్యూటర్లను కల్పిస్తామన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవిధంగా గ్రంథాలయంలో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.





TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101